వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com


# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 303 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 303 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-




## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

### 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

- ఫలితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్,**
తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం -మిగతా 2 లో



### కులగణనకు తెలంగాణ

## రోల్ మోడల్

- తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గింది
- విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,**
కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. మేము కుల గణన నిర్వహిస్తామని -మిగతా 2 లో



### సీఎస్‌గా రామకృష్ణారావు

## బాధ్యతలు స్వీకరణ

### అభినందనలు తెలిపిన మాజీ సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,**
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ -మిగతా 2 లో

### తెలంగాణ ఇస్తే పదేళ్లు

# దోపిడీ చేశావ్

### మళ్లీ మమ్మల్ని విలన్ అంటావా

- పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు..
- ఏం చేస్తున్నామో...చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
- కేసీఆర్ విమర్శలను తిప్పికొట్టిన సీఎం రేవంత్



**హైదరాబాద్,**
భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం -మిగతా 2 లో



### బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది

## హాఫీద్ సయీద్

### భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం


**ఇస్లామాబాద్,**
భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హాఫీజ్ సయీద్‌కి పాకస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి -మిగతా 2 లో

## ఎల్‌వోసి వద్ద పాక్ కవ్వింపులు

- ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం

**శ్రీనగర్,**
జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ-బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ -మిగతా 2 లో





## జనాభా లెక్కలతోనే కులగణన

- కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య


**న్యూఢిల్లీ,**
దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్‌లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి -మిగతా 2 లో

### సింగిల్ బెంచ్

## ఉత్తర్వులు రద్దుచేయం

### టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

**హైదరాబాద్,**
తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ -మిగతా 2 లో



### ప్రధాని మోడీ రష్యా

## పర్యటన రద్దు

### విక్టరీ వేడుకల్లో పాల్గొనడం లేదని వెల్లడి




**న్యూఢిల్లీ**
ప్రధానమంత్రి మోదీ రష్యా పర్యటన రద్దయ్యింది. మే నెలలో రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం-మిగతా 2 లో

### కులగణన సర్వే

# చారిత్రక నిర్ణయం

- కాంగ్రెస్ ఏనాడు నిర్వహించలేక పోయింది
- మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు
- కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,**
దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే -మిగతా 2 లో



www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

(మొదటి తరువాయి)

కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

## జనాభా లెక్కలతోనే కులగణన

(మొదటి తరువాయి)

అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

(మొదటి తరువాయి)



బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

## ప్రధాని మోడీ రష్యా పర్యటన రద్దు



లేదని వెల్లడైంది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రకటించింది. భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదని తెలుస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డేపేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుంది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అందింది. ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

(మొదటి తరువాయి)

పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటు-ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటుంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు- వెల్లడించారు.

## సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

(మొదటి తరువాయి)

చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## ఎల్‌వోసి వద్ద పాక్ కవ్వింపులు

(మొదటి తరువాయి)

సైనికులు వేగంగా స్పందించి ధీటు-గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ - పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రులు భారత్‌తో పాటు-దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

## బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హాఫీద్ సయీద్

(మొదటి తరువాయి)

పాల్పడింది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హాఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్ సెక్యూరిటీని కల్పించినట్లు- తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్‌లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హాఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హాఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. హాఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హాఫీజ్ సయీద్ జైలు ఉన్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. గత నెలలో, హాఫీజ్ సయీద్ సన్నిహితుడు అబూ ఖతల్ హత్య తర్వాత పాకిస్తాన్ హాఫీజ్ సయీద్‌కి భద్రతను కట్టు-దిట్టం చేసింది. పహల్గామ్ దాడి నేపథ్యంలో ఈ భద్రతను మరింత పెంచినట్లు- తెలుస్తోంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అతడి నివాసాన్నే సబ్ జైలుగా మార్చింది. సయీద్ బాహ్య ప్రాంతాలకు వెళ్లకుండా ఐఎస్ఐ అతడిని నిరోధిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి.

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

(మొదటి తరువాయి)

ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లెవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.


# బోర్డర్ వద్ద రఫేల్ విమానాల పెట్రోలింగ్



**న్యూఢిల్లీ ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
జమ్మూకశ్మీర్ గగన వీధుల్లో మంగళవారం రాత్రి రఫేల్ యుద్ధ విమానాలు పహారా కాసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన పాకిస్థాన్ మీడియా వార్తలను ప్రసారం చేసింది. పాక్ సరిహద్దు వద్ద భారతీయ వైమానిక దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానాలు చక్కర్లు కొట్టినట్లు పేర్కొన్నది. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న భారత యుద్ధ విమానాలను వెనక్కి పంపినట్లు ఓ కథనంలో పాకిస్థాన్ మీడియా ప్రకటించింది. భారతీయ గగనతల సరిహద్దులోనే ఆ రఫేల్ విమానాలు పెట్రోలింగ్ చేసినట్లు పాక్ మీడియా తెలిపింది. పెట్రోలింగ్ నిర్వహించిన రఫేల్ విమానాలు.. లైన్ ఆఫ్ కంట్రోల్‌ను దాటలేదని పాక్ మీడియా చెప్పింది. రఫేల్ కదలికల్ని తమ వైమానిక దళ విమానాలు గుర్తించినట్లు పాక్ పేర్కొన్నది. అయితే ఇండియా 24 నుంచి 36 గంటల్లో తమపై దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు పాక్ మంత్రి అతాహుల్లా తరార్ పేర్కొన్న విషయం తెలిసిందే. మరో వైపు ఇవాళ ప్రధాని మోదీ నేతృత్వంలో క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూర్టీ సమావేశం జరిగింది. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు చెందిన అంశంపై ఆ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశం జరగడం రెండోసారి. ఫస్ట్ సమావేశంలో సింధూ జలాల ఒప్పందం సస్పెన్షన్ నిర్ణయాన్ని తీసుకున్న విషయం తెలిసిందే.

# తారెత్తిస్తున్న ఎండలు

## రాష్ట్రవ్యాప్తంగా 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరగుతున్నాయి. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో అత్యధికంగా 44.5 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇలా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలో 44.4, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 44.3, నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.1 డిగ్రీల చొప్పున అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో గురువారం పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం జయశంకర్ ములుగు, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట జిల్లాల్లో అకడకడా ఈదురు గాలులు, మెరుపులు, ఉరుములతో వర్షాలు పడ్డాయని పేరొంది. గురువారం కూడా మరిన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# ఆరు మాసాలకు భూమికి చైనా వ్యోమగాములు



**బీజింగ్ ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
చైనా రోదసీ స్టేషన్‌లో ఆరు మాసాలు గడిపిన అనంతరం ముగ్గురు చైనా వ్యోమగాములు బుధవారం భూమికి చేరుకున్నారు. చైనాలోని ఉత్తర మంగోలియా మారుమూల ప్రాంతంలో గోబి ఎడారికి చిట్టచివరన వ్యోమగాములు ప్రయాణించిన మాడ్యూల్ దిగింది. బలమైన గాలులు వీస్తుండడం, మసకగా వుండడంతో వారు భూమికి తిరిగి రావడం ఒక రోజు ఆలస్యమైంది. ఈ సమయంలో ఆ ఎడారిలో ఇసుక తుపానులు బాగా వస్తుంటాయి. గతేడాది అక్టోబరులో తియాంగాంగ్ రోదసీ స్టేషన్‌కు వెళ్ళిన కాయి జుఝె, సాంగ్ లింగ్‌డాంగ్, వాంగ్ హౌజెలు మంగళవారం స్టేషన్ బాధ్యతలను కొత్తగా వచ్చిన సిబ్బందికి అప్పచెప్పి తిరుగుపయనమయ్యారు. ఈ ముగ్గురు వ్యోమగాములు గత ఆరుమాసాల కాలంలో రోదసీ స్టేషన్‌లో అనేక ప్రయోగాలు నిర్వహించారు. వీరిలో కాయి సాంగ్‌లు రోదసీలో 9గంటల పాటు నడిచారు. ప్రపంచంలోనే ఇది అత్యంత సుదీర్ఘమైన నడక అని చైనా రోదసీ సంస్థ వ్యాఖ్యానించింది.

# ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్



**ఢాకా ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
బంగ్లాదేశ్‌లో దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన హిందూ నేత చిన్మోయ్ కృష్ణ దాస్‌కి బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇస్కాన్ మాజీ నాయాకుడు, బంగ్లాదేశ్ సమ్మిలిత్ సతానత జాగ్రన్ జోట్ ప్రతినిధి అయిన దాస్‌ని నవంబర్ 25న ఢాకా ఎయిర్ పోర్టులో అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే కారణంగా అతడిపై దేశద్రోహ కేసు నమోదు చేశారు. తాజాగా, ఆయనకు జస్టిస్ ఎండీ అటోర్ రెహమాన్, జస్టిస్ ఎండీ అలీ రెజాలతో కూడిన ధర్మాసనం బెయిల్‌ని మంజూరు చేసింది. గతేడాది ఆగస్టులో విద్యార్థుల హింసాత్మక ఉద్యమం తర్వాత షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చారు. ఆ తర్వాత, బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అయితే, షేక్ హసీనా గద్దె దిగిన తర్వాత, బంగ్లా వ్యాప్తంగా మైనారిటీ–లు, ముఖ్యంగా హిందువులు టార్గెట్‌గా దారుణమైన హింస చెలరేగింది. హిందువుల ఇళ్లు, ఆస్తులు, వ్యాపారాలు, గుడులను మతోన్మాదులు టార్గెట్ చేసి దాడులకు పాల్పడ్డారు. ఆ సమయంలో ఈ హింసకు వ్యతిరేకంగా చిన్మోయ్ కృష్ణ దాస్ మైనారిటీల హక్కుల కోసం నినదించారు. ఈ నేపథ్యంలో అతడిని సైలెంట్ చేసేందుకు యూనస్ సర్కార్ దేశద్రోహ కేసు పెట్టింది. పలు సందర్భాల్లో అతడి బెయిల్‌ని కింది కోర్టులు తోసిపుచ్చుతూ వచ్చాయి. అతడి తరుపున వాదించడానికి కూడా లాయర్ రాని పరిస్థితి నెలకొంది. ముస్లిం బార్ అసోసియేషన్ అతడి తరుపున వాదించవద్దని హెచ్చరికలు కూడా జారీ చేసింది. నవంబర్ 27న చట్టోగ్రామ్(చిట్టగాంగ్) కోర్టు వెలుపల దాస్ అనుచరులు, అధికారులకు మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది. ఇందులో ఒక న్యాయవాది మరణించారు. అతడి అరెస్ట్‌పై భారత్ కూగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటన రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడానికి కారణమైంది.

# పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక లష్కరే తోయిబా కమాండర్ కీలక పాత్ర..

## గుర్తించిన ఎన్ఐఏ



**న్యూఢిల్లీ ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
జమ్ముకశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. టూరిస్ట్‌లే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) దర్యాప్తును ముమ్మరంగా చేస్తోంది. ఈ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. తాజాగా పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక లష్కరే తోయిబా కమాండర్ ఫరూక్ అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు తెలిసింది. ఈ మేరకు ఎన్ఐఏ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియా నివేదిస్తోంది. సదరు నివేదికల ప్రకారం.. పెహల్‌గామ్ దాడి తర్వాత కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పలు జిల్లాల్లోని ఉగ్రవాదులు, అనుమానితుల ఇళ్లను బాంబులతో పేల్చేస్తున్నాయి. కుప్వారాలోని ఫరూక్ అహ్మద్ ఇంటిని కూడా భద్రతా దళాలు ఇటీవలే కూల్చేశాయి. అహ్మద్ ప్రస్తుతం పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తన స్లీపర్ సెల్ నెట్‌వర్క్ ద్వారా గత రెండేళ్లుగా కశ్మీర్‌లో పలు ఉగ్రదాడులు నిర్వహించడంలో అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు ఎన్ఐఏ గుర్తించింది. వీటిలో తాజాగా జరిగిన పెహల్‌గామ్ దాడి ఒకటి. ఇక పాకిస్థాన్‌లోని మూడు సెక్టార్ల నుంచి కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడేందుకు అహ్మద్ సహకరిస్తున్నట్టు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. ఈ లష్కర్ కమాండర్‌కు లోయలోని పర్వత మార్గాల గురించి విస్తృతమైన పరిజ్ఞానం ఉందని పేర్కొన్నాయి. నిఘా వర్గాల ప్రకారం.. అహ్మద్ 1990 నుంచి 2016 వరకూ పాక్ – భారత్ మధ్య పలుమార్లు ప్రయాణించినట్లు గుర్తించారు. పెహల్‌గామ్ దాడి తర్వాత ఫరూక్ అహ్మద్ సహాయకులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. గత రెండేళ్లుగా.. అహ్మద్ పాకిస్థాన్ నుంచి పనిచేస్తూ కశ్మీర్‌లోని తన నెట్‌వర్క్‌ను సంప్రదించడానికి సురక్షిత కమ్యూనికేషన్ యాప్‌లను ఉపయోగిస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు తెలిపాయి.

# 10 లక్షల CMRF చెక్కుల పంపిణీ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్ ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
01-05-2025 గురువారం నాడు ఉదయం 10:00 గంటలకు చేర్యాల, మద్దూరు,దూల్మిట్ట, బచ్చన్నపేట,జనగామ మరియు తరిగొప్పుల మండలాలకు చెందిన వాస్తవ్యులకు వివిధ రోగాలతో, సమస్యలతో బాధపడుతూ.. చికిత్స పొందిన బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ!! శ్రీ .రేవంత్ రెడ్డి గారు దయార్ధ హృదయంతో గౌరవ మంత్రివర్యులు శ్రీ.పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు మరియు మన భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ.చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో జనగామ నియోజక వర్గ ప్రజలకు సీఎం రిలిఫ్ పండ్ చెక్కులు ( CMRF ) దాదాపు 10,00,000/- పది లక్షల రూపాయల చెక్కుల పంపిణీ అందజేసే కార్యక్రమానికి "కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు లినాగపురి కిరణ్ కుమార్ గౌడ్ గారు.. చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ నందు ఉన్న షాదిఖానాకు విచేస్తున్నారు. కావున చెక్కులు అందుకునే కుటుంబాల బాధ్యులు సకాలంలో హాజరు రాగలరు. ఈ కార్యక్రమానికి మన జనగామ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, గ్రామాధ్యక్షులు, పట్టణాధ్యక్షులు,గ్రామశాఖ నాయకులు,మండల,గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, Ex.ZPTC లు, MPTC లు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నాము..??

# ఎవరెస్ట్ అధిరోహణకు కొత్త షరతులు

## 7వేల మీటర్లు అధిరోహిస్తేనే ఇకపై అవకాశం



**ఖాట్మండు ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించే క్రమంలో చోటు చేసుకుంటున్న మరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని నేపాల్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో 7వేల మీటర్లకు పైగా ఎత్తు గల శిఖరాలను అధిరోహించిన పర్వతారోహకులనే మౌంట్ ఎవరెస్ట్ అధిరోహించడానికి అనుమతించాలని ప్రభుత్వం భావిస్తోందని మీడియా వార్తలు తెలిపాయి. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడానికి ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది పర్వతారోహకులు ఆసక్తి చూపిస్తూ వుంటారు. 1953లో తొలిసారిగా ఎడ్మండ్ హిల్లరీ, టెన్సింగ్ నార్కేలు ఈ పర్వతాన్ని అధిరోహించినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 9వేల మంది పర్వతారోహకులు విజయవంతంగా ఈ శిఖరాన్ని అధిరోహించారు. మరో 300మంది ఈ సందర్భంగా ప్రాణాలు పోగొట్టుకున్నారు. కేవలం ఎక్కాలన్న ఆసక్తి, ఆకాంక్ష వున్నంత మాత్రాన ఎక్కడం ఇకపై సాధ్యం కాదని, ముందుగా మిమ్మల్ని మీరు రుజువు చేసుకున్న వారికే ఇకపై ఎవరెస్ట్‌ను అధిరోహించే అవకాశం వస్తుందని నేపాల్ ప్రభుత్వం పేర్కొంటోంది. ఇందుకు కొత్త ముసాయిదా బిల్లు రూపొందించింది. ఏప్రిల్ 18న పార్లమెంట్ ఎగువ సభ ఆమోదించింది. కొన్ని మార్పులు, చేర్పులతో ఈ ముసాయిదా బిల్లు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందుతుందని భావిస్తున్నారు. ఎవరెస్ట్‌పైకి చేరే క్రమంలో ఎక్కువమంది చనిపోవడం, పర్వత శిఖరాలపై చెత్త పేరుకుపోవడం వంటి కారణాల వల్ల నేపాల్ ఈ నిర్ణయం తీసుకుంది

## సంపాదకీయం

# కశ్మీర్ విసురుతున్న సరికొత్త సవాళ్లు

రాజ్యాలు, ప్రభుత్వాలు అత్యంత బలంగా ఉన్నప్పుడు విముక్తి పోరాటాలైనా, విచ్ఛిన్నకర పోరాటాలైనా ఎంత సుదీర్ఘకాలం జరిగినా విజయవంతమయ్యే అవకాశాలు లేవని ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నుంచి ఎల్‌టీటీఈ వరకు అనేక సంస్థలు నిర్వహించిన సంఘర్షణలు రుజువు చేస్తున్నాయి. ప్రజాస్వామిక స్ఫూర్తితో పాటు ప్రజాచైతన్యం వెల్లువలా లేనంతవరకూ, శక్తియుక్తులపై సరైన అవగాహన లేనంతవరకూ నెత్తురు టేరులు పారడం తప్ప వేరే ప్రయోజనం ఉండదు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న సంస్థలకు ఎంత పొరుగు దేశం నుంచి మద్దతు అందుతున్నా మొత్తం భారతదేశ ప్రజల ఆకాంక్షలను అధిగమించి విజయం సాధించడం ఏనాడూ సాధ్యం కాదని ఇప్పటికే తేలిపోయింది. అయినా పహల్గామ్ ఘటనలో అమాయకులైన పర్యాటకుల్ని పొట్టనపెట్టుకోవడం ఉగ్రవాదులకే కాదు, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు కూడా స్వయంఘాతుక చర్యగా మారిందనడంలో సందేహం లేదు. 'సర్జికల్ దాడుల తర్వాత మోదీ ప్రభుత్వం సీమాంతర ఉగ్రవాదాన్ని దాదాపు అరికట్టింది..' అని హెూంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ 6%–%8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో విస్తృతంగా పర్యటించిన అమిత్ షా సరిహద్దుల్లో భద్రతా చర్యలను సమీక్షించారు. అన్ని భద్రతా ఏజెన్సీలు కలిసికట్టుగా సమన్వయంతో జమ్ము కశ్మీర్‌లో శాంతి భగ్నం కాకుండా చూడాలని కోరారు. వాస్తవాధీన రేఖ వద్ద అధునాతన ఎలెక్ట్రానిక్ నిఘా వ్యవస్థల్ని ప్రవేశపెట్టే విషయం కూడా ఆయన చర్చించారు. జమ్ముకశ్మీర్‌లో అమిత్ షా పర్యటించి వచ్చి రెండు వారాలు కాకముందే ఉగ్రవాదులు పహల్గామ్‌లో పెద్ద ఎత్తున పర్యాటకుల్ని కాల్చి చంపారు. 20 నిమిషాల పాటు పర్యాటకుల్ని కాల్చి చంపుతున్నప్పుడు రాష్ట్ర పోలీసుల కానీ, సీఆర్‌పీఎఫ్ కానీ ఒక్కరు కూడా దరిదాపుల్లో లేరు రా, సైన్యం, ఐబీ, బీఎస్ఎఫ్, పోలీసు లేదా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఏమి చేస్తున్నాయి? ఈ సంఘటన తర్వాత దేశ ప్రజల రక్తం మరిగిపోయినట్లు దేశ వ్యాప్తంగా వెల్లువలా వచ్చిన ప్రతిస్పందనలు స్పష్టమవుతున్నాయి.కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైంది. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ 11 సంవత్సరాల్లో అడపాదడపా ఉగ్రవాద ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని చర్యలు తీసుకున్నా ఉగ్రవాదుల నెట్‌వర్క్ విచ్ఛిన్నమైనట్లు దాఖలాలు కనపడడం లేదు. 2016లో యూరిలో 14 మంది, 2018లో కుల్గామ్, పుల్వామాలో 56 మందిని, 2023లో రియాసీలో 9 మందిని చంపడం పెద్ద ఘటనలు కాగా అయిదుగురి లోపు బలిగొన్న సంఘటనలు ఎన్నో. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 2024 జూన్ 9 నుంచి 2025 వరకు ఉగ్రవాదుల హింసాకాడకు 60 మందికి పైగా ప్రజలు బలయ్యారు. వీరిలో 33 మంది సైనికులు కూడా ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే పహల్గామ్‌లో ఇంత పెద్ద సంఖ్యలో పర్యాటకుల్ని మతం అడిగి చంపడం ఒక ఎత్తు. 2000 సంవత్సరంలో అమరనాథ్ వెళుతున్న 32 మంది యాత్రికుల్ని ఇదే పహల్గామ్‌లోని నున్వాన్ బేస్ క్యాంప్ వద్ద కాల్చి చంపారు. ఈ నేపథ్యంలో జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు జరగాల్సిన అమర్‌నాథ్ యాత్ర పరిస్థితిపై ఆందోళన నెలకొన్నది. పర్యాటకులపై దాడి చేసి స్థానిక ఆర్థిక వ్యవస్థల్ని భగ్నం చేయాలన్న ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ పహల్గామ్ దాడి జరిగినట్లు పాక్ సైనికాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ మాటల్ని బట్టి అర్థమవుతుంది. మరి మనకెందుకు ఉప్పందలేదు? సీమాంతర ఉగ్రవాదం కశ్మీర్‌లో ప్రజలను ఇంకెంతకాలం బలిగొంటుంది? నిజానికి ఆర్‌ఎస్ఎస్ నేపథ్యం నుంచి వచ్చి, మొక్కవోని జాతీయవాద దృక్పథం ఉన్న నరేంద్రమోదీ వంటి బలమైన నాయకుడు గతంలో ఎప్పుడూ లేరని ఆయన అభిమానులు సందర్భం వచ్చినప్పుడల్లా చెప్పుతూ ఉంటారు. 'నా కవిత్వం యుద్ధ ప్రకటనతో సమానం. అది ఊకదంపుడు కాదు. అది ఓడిపోయిన సైనికుడి హృదయ స్పందన కాదు, కాని విజయం సాధించాలనుకునే యోధుడి పట్టుదల' అని అటల్ బిహారీ వాజపేయి 2000 సంవత్సరంలో కార్గిల్‌లో పాక్ చొరబాటు తర్వాత ప్రకటించారు. ఆరు రోజుల్లో భారత సైన్యం సరిహద్దులు దాటి పాకిస్థాన్‌లో ప్రవేశించేందుకు వాజపేయి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుసుకుని అప్పటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ జోక్యం చేసుకోవడంతో పాక్ చొరబాటుదారులు వెనక్కు తగ్గారు. సంకీర్ణ ప్రభుత్వం నడిపిన వాజపేయి అంత సాహసానికి సిద్ధపడితే నరేంద్రమోదీ లాంటి నాయకుడు ఇంకెంత సాహసం ప్రదర్శించాలి? కాని పహల్గామ్ ఘటన తర్వాత జరిగిన భద్రతా వ్యవహారాల కేంద్ర కేబినెట్ తొలి సమావేశంలో ప్రకటించిన చర్యలు ఎంతో మృదువుగా ఉన్నాయి. 65 సంవత్సరాల సింధు జల ఒప్పందాన్ని రద్దుచేసినా భారతదేశం పాక్‌కు ఈ నదీజలాల్ని వెంటనే ఆపగలిగిన పరిస్థితి లేదు. సింధూ లోయ నదుల నీటి సంరక్షణ కోసం నిర్మాణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసేందుకైనా కొన్ని సంవత్సరాలు పడుతుంది. దౌత్య అధికారులను ఉపసంహరించుకోవడం, పాక్ పౌరులను వెంటనే వెళ్లిపొమ్మనడం పెద్ద చర్యలేమీ కాదు. అయినా పహల్గామ్ సంఘటన భారత రాజకీయాల తీరుతెన్నుల్ని మార్చే అవకాశం ఉన్నది. ఇక నుంచి ఏ బహిరంగ సభ జరిగినా అధికార పార్టీ నేతలు ఈ ఘటన గురించి ప్రస్తావించకమానరు. ఈ ఘటన తర్వాత హిందువులు ఏకం కావాల్సిన అవసరం కనపడుతోందని, ఏకమైతే మననెవరూ ఏమీ చేయలేరని ముంబైలో ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు.బీజేపీ, సంఘ్ పరివార్ అనుబంధ సంస్థలు ఈ ఘటనను దేశ భక్తిపై భావోద్వేగాలను రగిల్చేందుకు తప్పక ఉపయోగించుకుంటాయి. ప్రజల ఓటింగ్ శైలిపై కూడా ఈ ఘటన ప్రభావం పడక తప్పదు. పహల్గామ్ నేపథ్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్‌తో సహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు మోదీ సర్కార్ ఏ చర్య తీసుకున్నా అండగా నిలుస్తామని చెప్పాయి. ఇది మోదీ బాధ్యతను మరింత పెంచింది. మరోవైపు ఈ ఘటన తర్వాత ఇతర రాజకీయ అంశాల గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడడం కొంతకాలం వరకు అసందర్భంగా మారవచ్చు. 'ఉగ్రవాదులు కులం అడిగి కాదు, మతం అడిగి కాల్చేశారు. వెళ్లి మోదీకి చెప్పుకోమన్నారు' అన్న వ్యాఖ్యలు చాలా కాలం పాటు ప్రభావం చూపుతాయి. బిహార్‌లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ కులసమీకరణలకు భిన్నంగా మతం కీలక పాత్ర పోషించే, కనీస ప్రజా సమస్యలు కూడా పక్కతోవన పట్టే అవకాశాలు లేకపోలేదు.

# కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !


మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది.




కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికులు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామాన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

# నూతన ఆవిష్కరణలేవీ?

భారతావని బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన నూతన ఆవిష్కరణలు వెనుకపట్టు పడుతున్నాయి. 'ఇవాళ భారతదేశంలో గొప్ప స్టార్టప్‌లు ఏమి ఉన్నాయి? మన శ్రద్ధంతా ఫుడ్ డెలివరీ యాప్స్‌కే పరిమితం. నిరుద్యోగులను చౌకగా దొరికే కూలీలుగా తయారు చేసి వారి చేత ధనవంతులకు ఇంటిపట్టునే భోజనం అందేలా చేస్తున్నామంతే' అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల స్టార్టప్ మహా కుంభ్‌లో చేసిన వ్యాఖ్యలు నిష్టుర సత్యం. ఈ దుస్థితికి కారణం ఎవరు? స్టార్టప్ కంపెనీల సంఖ్యలో మనదేశం అమెరికా, చైనాల తరువాత మూడో స్థానంలో ఉన్నా, అత్యధికం దృష్టంతా వినియోగదారులకు సౌకర్యాలు పెంచడంపైనే. ప్రముఖ పారిశ్రామిక వేత్తలందరూ ఎక్కువస్థాయిలో వినిమయం జరిగే ఇ-కామర్స్, ఆహారం, కిరాణా వస్తువుల డెలివరీ, చిరుతిళ్ల ఉత్పత్తి తదితర రంగాలపైనే కేంద్రీకరిస్తున్నారు. లాభాలను కొల్లగొట్టడమే వారి లక్ష్యం! డీప్ టెక్, సెమీ కండక్టర్లు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీ వంటి రంగాల్లో యువత స్టార్టప్‌లు ప్రారంభించాలని కేంద్ర మంత్రి సూచించారు. ఆ దిశగా కేంద్రం ఏమైనా ప్రోత్సహిస్తుందా? అంటే అదీ లేదు. వికసిత్ భారత్ -2047 అంటూ ప్రచారం ఉవ్వెత్తున సాగుతుండగా జిడిపిలో కేటాయింపులు నానాటికీ తీసికట్టుగా వున్నాయి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం జర్మనీ, అమెరికా తమ జిడిపిలో 3 శాతానికిపైగా కేటాయిస్తుండగా, చైనా 2.24 శాతాన్ని కేటాయిస్తోంది. 2009-10లో మనదేశం జిడిపిలో 0.82 శాతం కేటాయించగా, 2020-21 నాటికి 0.64 శాతానికి క్షీణించడం మోదీ సర్కారు




తీరుకు అద్దంపట్టేదే. 2021-22 బడ్జెట్‌లో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు ఐదేళ్ల కోసం రూ.50 వేల కోట్లు కేటాయించి, 2024-25 నాటికి రూ.200 కోట్లకు కుదించింది. నేషనల్ ఎఐ మిషన్ ఇంకా పూర్తికాలేదు. డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.10 వేల కోట్లతో 2016లో భారత చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ఆధ్వర్యాన 'ఫండ్ ఆఫ్ ఫండ్స్' ప్రారంభించారు. దీనిద్వారా రూ.9,121 కోట్లు ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఫండ్స్‌కు ఇస్తామని చెప్పి, 2023 ఏప్రిల్ నాటికి ఇచ్చింది రూ.3,931 కోట్లే. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మద్దతుగా 2020లో రూ.50 వేల కోట్ల 'సెల్ఫ్ రిలయంట్ ఇండియా' ఫండ్‌ను ప్రకటించారు. దేశంలో నమోదైన 5.93 కోట్ల సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల్లో 577 పరిశ్రమలే దీనిద్వారా లబ్ధిపొందాయి. కేటాయింపులు, అమలుకు మధ్య ఉన్న హస్తమశకాంతర వ్యత్యాసమే రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ రంగాన్ని వెంటాడుతోంది. సెమీ కండక్టర్ల రంగంలో ఓ ఔత్సాహికుడు తన స్టార్టప్‌కు పన్ను రాయితీలివ్వాలన్న అభ్యర్థనను రెండేళ్ల తరువాత తిరస్కరించారు. ఈ పరిస్థితులు స్టార్టప్‌లకు ప్రోత్సాహకరంగా ఉంటాయా మంత్రి గారూ? 2023లో మనదేశం నుంచి డీప్ టెక్ రంగంలోకి వెళ్లిన పెట్టుబడులు ఐదు శాతమే. అదే చైనాలో 35 శాతం. 2015లో 'మేడిన్ చైనా -2025' ప్రాజెక్టు ప్రారంభమైంది. ఇప్పుడు ప్రపంచ సౌరఫలకాల ఉత్పత్తిలో 80 శాతం, లిథియం - అయాన్ బ్యాటరీలు, డ్రోన్లు, వాణిజ్య వాహనాలలో 75 శాతం మేడిన్ చైనావే. సెమీ కండక్టర్లు, ఎఐ డ్రోన్లు, ఎలక్ట్రిక్ కార్లు, సోలార్ ప్యానెళ్లు వంటి రంగాల్లో అగ్రగామిగా ఉంది. పరిశోధనలు, అభివృద్ధి కోసం చైనా గత ఏడాది చేసిన ఖర్చు 496 బిలియన్ డాలర్లు. మనదేశం ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించింది 23.45 బిలియన్ డాలర్లు. ప్రైవేటురంగంతోపాటు ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించడంతో టాప్ 10 గ్లోబల్ ఫార్చ్యూన్ కంపెనీల్లో మూడు చైనా పిఎస్‌యులే ఉన్నాయి. అక్కడ 600 డాలర్ల నుంచి టెస్లా కంటే అత్యధిక ధర కల లగ్జరీ కార్ల వరకూ చైనా దూసుకుపోతుండగా, మన కార్ల కంపెనీలు పదేళ్ల క్రితం ఇంజన్ నమూనాలతోనే అత్యధిక ధరకు అమ్మకాలు సాగిస్తున్నాయి. మనదేశంలో భారీ పెట్టుబడులు, అతి పెద్ద మార్కెట్ ఉన్నా, కొత్త సాంకేతికతల ఆవిష్కరణలను ప్రోత్సహించే, వినియోగించే వాతావరణమే లేదు. దేశంలో ప్రతిభ, మార్కెట్, పెట్టుబడులు ఉన్నాయి. కావాల్సిందల్లా సరైన నిర్ణయాలు, అమలు చేయాలన్న చిత్తశుద్ధే!

# తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా?

- వరంగల్ సభలో నాపేరు కూడా పలకలేకపోయారు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చిద్దాం రండి..
- పదేండ్లు ప్రజలు మెచ్చే పాలన అందిస్తాం
- ఆగమైంది తెలంగాణ కాదు..ఆయన కుటుంబమే : కేసీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- బసవేశ్వరుడి బోధనలు నేటికీ అనుసరణీయం



**హైదరాబాద్ ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనైందా?” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగసభలో కేసీఆర్ చేసిన విమర్శలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రధాన వేదికపై నిర్వహించిన సామాజిక సంస్కర్త బసవేశ్వర జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దిలోనే సమాజంలో అసమానతలు, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన బసవేశ్వరుడి బోధనలు నేటికీ అనుసరణీయమని అన్నారు. బసవేశ్వరుడు వ్యక్తికి, సమాజానికి ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన స్ఫూర్తితో పంచాయతీ రాజ్ పార్లమెంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రతి వ్యక్తీ గౌరవంగా జీవించే ప్రణాళికలు ప్రభుత్వాలు రూపొందించాలని అన్నారు. కుల, మత, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవన్న స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అధికారంలో ఉన్న వారి నిర్ణయాలలో ఉన్న లోపాలను వెలుగులోకి తెచ్చేందుకే ప్రతిపక్షం ప్రయత్నించాలనీ, కానీ నేడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం అలాంటి పాత్ర పోషించడం లేదని విమర్శించారు. ఇటీవల వరంగల్‌లో ఒకాయన సభ పెట్టి కాంగ్రెస్‌పై ద్వేషం వెళ్లగక్కారన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆర్టీసీ నుంచి బస్సులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరించిందన్నారు. తాము చేసిన మంచిని సభలో అభినందించి ప్రజా సమస్యలను




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అక్కడ ప్రస్తావించి ఉంటే ప్రజలు మెచ్చుకునేవారని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి రాకుండా జీతభత్యాలు, వసతులు ఉపయోగించుకుంటున్న ఆయనకు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతికత ఉందా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడిగా రూ.65 లక్షలు, వాహనాలు, పోలీస్ భద్రత తీసుకున్నారని తెలిపారు. ఫామ్‌హౌస్‌లో పడుకుని ప్రజలకు ఏం సందేశం ఇవ్వదలుచుకున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాను.. మా పిల్లల్ని పంపామని చెబుతున్నారు.. పిల్లలను సభకు పంపితే మీరెందుకు ప్రతిపక్ష నేతగా ఉన్నారు? సభకు రాని ప్రతిపక్ష నేతకు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు ఉందా? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఆగిపోయాయంటున్నారని, రైతుబంధు, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వీటిలో ఏది ఆగిపోయిందని ప్రశ్నించారు. తమరు ఏ మత్తులో తూగుతున్నారో మీకే తెలియాలని ఎద్దేవా చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని విద్వేషపూరిత ప్రసంగం చేశారని విమర్శించారు. అభివద్ధి, సంక్షేమ పథకాలపై చర్చిద్దాం రండి.. అని సవాల్ విసిరారు. ప్రజలు విజ్ఞులని, ఎవరేం చేశారో వారికి తెలుసునని అన్నారు. పదేండ్లు ప్రజలు మెచ్చే పరిపాలన చేస్తామన్నారు. వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రకు వెళ్లినట్టు కేసీఆర్ వరంగల్ వెళ్లారని, సభలో తన పేరు కూడా పలకలేకపోయారని అన్నారు. తెలంగాణ ఆగం కాలేదని, ఆయన కుటుంబమే ఆగమైందని తెలిపారు. బసవేశ్వరుడి స్ఫూర్తితో రాష్ట్ర ఆదాయం పెంచాలి, పేదలకు పంచాలి అనే విధానంతో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ షెట్కర్, షబ్బీర్ అలీ, వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం బసవేశ్వరుడు పాటుపడ్డారు

-బసవేశ్వర జయంతి ఉత్సవకమిటీ సభ్యులు జగదీశ్వర్





**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
బసవేశ్వరుడు సమానత్వం, సామాజిక న్యాయం కోసం బోధనలు చేశారాని బసవేశ్వర జయంతి రాష్ట్ర ఉత్సవ కమిటీ సభ్యులు, జగిత్యాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్ అన్నారు. బుధవారం బసవేశ్వర జయంతిని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో అధికారికంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారని జగదీశ్వర్ తెలిపారు. బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని జగదీశ్వర్ కోరారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీ ఎం విక్రమార్క, మంత్రి ప్రభాకర్, వేదిక పై ఉన్నా నేతలకు జగదీశ్వర్ సన్మానించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,%ం% ప్రభుత్వ సలహాదరు వేం నరేందర్ రెడ్డి,షబ్బీర్ అలీ, హార్కలా జగదీశ్వర్,తదితరులున్నారు.


## నూతన సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రామకృష్ణారావును బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.హైదరాబాద్ లోని సీ ఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రామకృష్ణారావును ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి పుష్ప గుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సామాజిక న్యాయానికి ప్రతీక బసవేశ్వరుడు

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి




**జగిత్యాల టౌన్, ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
మహాత్మ బసవేశ్వరుడు సామాజిక న్యాయం కోసం పరితపించాడని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపులో గల బసవ కూడలి వద్ద బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా బుధవారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, కుల సంఘం నాయకులతో కలిసి విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాలార్పించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ బసవేశ్వరుడు సమానత్వం,కుల వివక్ష లేకుండా సమ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. బసవేశ్వరుడు ఇచ్చిన బోధనలు ప్రజలు ఆచరణలోకి తీసుకురావాలన్నారు. అలాగే జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆధ్వర్యంలో బసవేశ్వరుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. బసవేశ్వరుడి బోధనలు మానవాళి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంది కైలాసం, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫార్మాసిస్ట్ డాక్టర్ కె నారాయణ పదవి విరమణ

-జాతీయ షెడ్యూల్డ్ కులాలు హక్కుల పరిరక్షణ సంస్థ
-విద్యా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి డా వేము వందనం

**రాజేంద్ర నగర్ ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగిన రిటైర్మెంట్ వేడుకలో హెల్త్ సెంటర్ లో ఫార్మాసిస్ట్ గాపనిచెసిన డాక్టర్ కె నారాయణ ని వారి సతీమణి శ్రీమతి మెర్సీ సుభాషిణి కు సన్మానిస్తున్న జాతీయ షెడ్యూల్డ్ కులాలు హక్కుల పరిరక్షణ సంస్థ విద్యా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి డా వేము వందనం మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దాసరి రమేష్


# బాలికలదే పైచేయి

- టెన్త్‌లో 92.78శాతం ఉత్తీర్ణత
- గతేడాది కంటే 1.47 శాతం పెరుగుదల
- బాలుర కంటే 2.94 శాతం అధికం
- 4,629 పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత
- రెండు బడుల్లో సున్నా ఫలితాలు
- అగ్రస్థానంలో మహబూబాబాద్, అట్టడుగున వికారాబాద్
- జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
- ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ని రవీంద్రభారతిలో విడుదల చేశారు. ఈ ఏడాది 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది 91.31 శాతం ఉత్తీర్ణత వచ్చింది. రాష్ట్రంలో పదో తరగతి ఫలితాల్లో గతేడాది కంటే ఇప్పుడు 1.47 శాతం ఉత్తీర్ణత పెరిగింది. పదో తరగతి పరీక్షలకు 5,07,107 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,96,374 మంది, ప్రయివేటు విద్యార్థులు 10,733 మంది ఉన్నారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 4,96,374 మంది పరీక్షలకు హాజరుకాగా, 4,60,519 (92.78 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. పదో తరగతి ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. బాలురు 2,50,345 మంది పరీక్షలు రాయగా, 2,28,608 (91.32 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. బాలికలు 2,46,029 మంది పరీక్షలకు హాజరైతే 2,31,911 (94.26 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు కంటే బాలికలు 2.94 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది 10,733 మంది విద్యార్థులు ప్రయివేటుగా పరీక్షలకు హాజరుకాగా, 6,141 (57.22 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఇందులో 7,336 మంది బాలురు హాజరైతే 4,045 (55.14 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 3,397 మంది బాలికలు పరీక్ష రాస్తే, 2,096 (61.70 శాతం) మంది పాసయ్యారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



ప్రయివేటు విద్యార్థుల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. బాలురు కంటే బాలికలు 6.56 శాతం మంది అధికంగా ఉత్తీర్ణులయ్యారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల (సీడబ్ల్యూఎస్ఎన్) కేటగిరీ ఫలితాలను ఈ ఏడాది ప్రత్యేకంగా ప్రకటించారు. 1,306 మంది విద్యార్థులు హాజరైతే 1,222 (93.57 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. వారిలో 774 మంది బాలురు పరీక్షలు రాయగా, 717 (92.64 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 532 మంది బాలికలు పరీక్షలు రాస్తే, 505 (94.92 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలో మార్చి 21 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్‌షెట్కార్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, హర్కర వేణుగోపాల్, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రత్యేక కార్యదర్శి హరిత, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# నాణ్యత ప్రమాణాలకు లోబడిన దాన్యాన్ని కొనుగోలు చేయాలి


-కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండేలా చూడాలి
-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
-కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
నాణ్యత ప్రమానాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలనీ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలన్నారు. అలాగే, ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుందని,ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలని సూచించారు. ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజనల్ అధికారి మధుసూదన్, మండల తహసిల్దార్ రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వర స్వామి.

-బిఆర్ఎస్ నాయకురాలు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత
-బసవేశ్వర స్వామి 892 వ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన వసంత






**జగిత్యాల ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అన్నారు. బుధవారం రోజున శ్రీ మహాత్మ బసవేశ్వర స్వామి 892 వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని బసవేశ్వర కూడలి వద్ద బసవేశ్వర విగ్రహానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకడు. ఈతడిని బసవన్న, బసవుడు అని, విశ్వగురు అని పిలుస్తారన్నారు. 12వ శతాబ్దంలో కుల రహిత సమాజం కోసం కృషి చేశారని, ఆచరణలో అమలు చేసిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. సమాజంలో లింగ బేధం లేకుండా స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనని చెప్పిన మహనీయుడు బసవేశ్వరుడు అని అన్నారు.ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, కష్టపడి పని చేసిన వారే జీవితంలో పైకొస్తారని చెప్పిన ఆయన సూక్తులను స్ఫూర్తిగా తీసుకుని పని చేద్దామని అన్నారు.హైదరాబాదు ట్యాంకు బండ్ మీద కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపి బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంలో బసవేశ్వర జయంతిని అధికారికంగా నిర్వహించిందని అన్నారు.నేటి సమాజం యువత బసవేశ్వరుడి మార్గంలోప్రయాణించాలని,కుల, మతాలు ఏవైనా భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న దేశం మన భారత దేశమని, అందరూ కలిసి మెలసి ఉండాలన్న బసవేశ్వరుడి సూక్తులు ఆచరణలో పాటిద్దామ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక, మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ , పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం, మహిళా నాయకురాలు అనురాధ, కవిత, నాయకులు చిట్ల రమణ కోరుగంటి రాము ప్రశాంత్,ప్రతాప్,భగవాన్ రాజ్ వీర శైవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగంలో శ్రమ దోపిడీని అరికట్టాలి

-భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వెన్న మహేష్
-అర్హులకు లేబర్ కార్డులివ్వాలి
-కార్మిక వర్గానికి మే డే శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఏఐటీయుసీ



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
భవన నిర్మాణ రంగంలో కార్మికులు శ్రమ దోపిడీకిగురవుతున్నారని వీటిని అధికారులు అరికట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా గౌరవఅధ్యక్షులు, ఏఐటీయుసీ నాయకులు వెన్న మహేష్ డిమాండ్ చేశారు. మహేష్ బుధవారం జగిత్యాలలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగా మహేష్ మాట్లాడుతూ ఇప్పుడు భవన నిర్మాణం రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీన్ని ఆసరాగా తీసుకుని కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు కార్మికులతో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కూలీలకు ఎనిమిది గంటలకంటే ఎక్కువ సమయం పనిచేయిస్తూ వేతనం మాత్రం ఎక్కువగా ఇవ్వడం లేదన్నారు. నిర్మాణ రంగంలో యువతకు నైపుణ్యం పెంపోందించే విధంగా ప్రభుత్వం చొరవచూపి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారు. అర్హులందరికీ లేబర్ కార్డులు జారిచేసి ప్రభుత్వ నిర్మాణ రంగంలో స్థానికులకు పని కల్పించాలని మహేష్ డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు భవన నిర్మాణ రంగ కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఉపాధి కల్పిస్తూనే శ్రమ దోపిడీని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని వెన్న మహేష్ సూచించారు. నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్బంగా జగిత్యాల జిల్లాలోని సంఘాటీత, అసంఘాటీత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు గురువారం "మే డే " ను ఘనంగా జరుపుకోవాలని వెన్న మహేష్ పిలుపునిచ్చారు.

# తక్కువ మార్కులు వచ్చాయని నిరాశ చెందవద్దు

-జగిత్యాల ఎస్పీ శ్రీ అశోక్ కుమార్
-పరీక్షలలో మార్కులు జీవితానికి తుది నిర్ణయం కావన్న ఎస్పీ
-పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పిన జిల్లా ఎస్పీ




**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
ఎసెస్సి ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థులు నిరాశ చెందవద్దని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. పదో తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులు తమ ఫలితాలపై ఒత్తిడికి లోనవకుండా ఉండాలని, ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలను తీసుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. తక్కువ మార్కులు వచ్చాయని నిరాశ చెంది ఏదైనా అఘాయిత్యం చేసుకుంటే అలాంటి తరహా నిర్ణయాలు తల్లిదండ్రులు, సమాజం, విద్యారంగాన్ని చింతించే విధంగా మార్చేస్తాయన్నారు. పరీక్షలలో మార్కులు జీవితానికి తుది నిర్ణయం కావని పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే జీవితంలో ఓడినట్టు కాదని మార్కులు కేవలం కొలమానం మాత్రమేనని జీవితం మరెన్నో అవకాశాలతో నిండి ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంలో పిల్లలకు మానసికంగా ధైర్యం కల్పించే విదంగా తోడుగా ఉండాలని, వాళ్లను ప్రోత్సహిస్తూ విఫలతల్ని అంగీకరించి దాన్ని మించిన విజయాల వైపు దారి చూపాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన జిల్లాలోని విద్యార్థులకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదు.

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
-స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఏ ఎస్సై రామ్మూర్తి కి ఆత్మీయ వీడ్కోలు పలికిన ఎస్పీ



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన వారి సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. స్వచ్ఛంద పదవి విరమణ పొందిన ఏ ఎస్సై రామ్మూర్తి కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు.విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని స్వచంద పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ రామ్మూర్తిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏ ఎస్సై రామ్మూర్తి ని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఆర్ ఎస్సై రమేష్,కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

# సమాజం అభివృద్ధికి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడు

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







**వికారాబాద్ ఏప్రిల్ 30: ప్రజా స్వేచ్ఛ**
సమాజం అభివృద్ధికి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా బసవేశ్వర 892 జయంతి వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి లతో కలిసి జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. ప్ర ప్రథమ సంఘసంస్కర్త సమతావాది అని కలెక్టర్ అన్నారు. అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడని, బసవేశ్వరుని యొక్క మార్గాన్ని ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ తెలిపారు. జయంతి కార్యక్రమంలో డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డీఎస్ హెచ్ఓ సత్తార్, డిఎస్సీ డబ్ల్యూఓ మల్లేశం, డివైఎస్ఓ హన్మంతరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హవా

-173 కి 144 పాస్ 83% రిజల్ట్



**భద్రాచలం ఏప్రిల్ - 30 ప్రజా స్వేచ్ఛ**
భాద్రాచలం మండలంలో పదవ తరగతి విద్యార్థులు 173 మంది రాశారు 144 మంది పాస్ అయినారు 83% రిజల్ట్ వచ్చినది . మండలంలో మొదటి మార్కులు సాధించిన పాఠశాల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, భద్రాచలం విద్యార్థిని వై హాసిని 569/600. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలము నందు 69 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. 63 మంది ఉత్తీర్ణత 92 శాతం రిజల్ట్ వచ్చినది. స్కూల్ ఫస్ట్ వై.హాసిని 569మార్కులు, స్కూల్ సెకండ్ వి.జ్ఞాన వికాసిని 551 మార్కులు, స్కూల్ థర్డ్ పి.లక్ష్మీ కృష్ణ 531 మార్కులు, 500 కి పైగా మార్కులు సాధించిన వారు ఐదు మంది విద్యార్థులు. మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమల్ల రమ, ఉపాధ్యాయులు విద్యార్థులని అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# బిజినెస్

## లాస్ట్ లో బిగ్ జర్క్.. ఫ్లాట్ గా మార్కెట్ సూచీలు



స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్ గా ముగిశాయి. ఈ ఉదయం గ్యాప్ అప్ తో ఓపెన్ అయిన మార్కెట్లు అనంతరం కూడా బాగానే ముందుకు సాగాయి. అయితే, లాస్ట్ పావుగంటలో మార్కెట్ భారీగా పడిపోయింది. నిఫ్టీ, సెన్సెక్స్ రెండు సూచీలు కేవలం 15 నిమిషాల్లోనే రెండు వందలకు పైగా పాయింట్లు కోల్పోవడంతో మార్కెట్లు ఫ్లాట్ గా ముగియాల్సి వచ్చింది. లేదంటే ఇండియా.. పాకిస్థాన్ యుద్ధ సన్నాహాల నడుమ కూడా భారత మార్కెట్లు ఏమాత్రం జంకకపోవడం విశేషం. దీర్ఘకాలిక భౌగోళిక రాజకీయ ఆందోళనలు(ఇండియా - పాకిస్థాన్), మరో పక్క బజాజ్ ఫైనాన్స్ కార్పొరేట్ గైడెన్స్ కారణంగా బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ 50 అస్థిర ట్రేడింగ్ సెషన్‌ను దాదాపు ఫ్లాట్‌గా ముగించాయి. మార్కెట్లు ముగిసే సమయానికి, సెన్సెక్స్ 0.06 శాతం లేదా 46.14 పాయింట్లు పడిపోయి 80,242.24 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 0.01 శాతం లేదా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 వద్ద ముగిసింది. ఇవాళ బజాజ్ ఫైనాన్స్ షేరు ధర ఏకంగా రూ.479.50 పైసలు తగ్గింది. పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరగడం, బజాజ్ ఫైనాన్స్ నిరాశపరిచే ఫార్వర్డ్ అవుట్‌లుక్ కారణంగా మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. గత ఆరు సెషన్లలో ఐదు సెషన్లలో భారతీయ ఈక్విటీలు ఆసియా మార్కెట్ల సూచీల కంటే వెనుకబడి ఉన్నాయి. దీనికి విరుద్ధంగా, MSCI ఆసియా పసిఫిక్ ఇండెక్స్ బుధవారం 0.4 శాతం పెరిగింది. ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతల మధ్య భారత్ చాలా సేఫ్ సైడ్ లో ఉందనే భావన మధ్య విదేశీ సంస్థాగత పెట్టుబడులు ఇండియా మార్కెట్లోకి పెరగడం వల్ల ఏప్రిల్ కనిష్ఠ స్థాయిల నుండి 10 శాతం పుంజుకున్నప్పటికీ, కాశ్మీర్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇండో-పాక్ సంబంధాలపై పెరిగిన ఆందోళనల తరువాత మార్కెట్లు కాస్త ఆచితూచి వ్యవహరిస్తున్నాయి.

## ఇండియాలో 15 శాతం పడిపోయిన పుత్తడి డిమాండ్

### వరల్డ్ గోల్డ్ కౌన్సిల్



**న్యూఢిల్లీ**

ఇండియాలో బంగారం కొనుగోళ్లు పడిపోయాయి. పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు తేలింది. జనవరి-మార్చి త్రైమాసికంలో బంగారానికి సుమారు 15 శాతం డిమాండ్ తగ్గినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రిపోర్టు పేర్కొన్నది. ఆ త్రైమాసికంలో గోల్డ్ సేల్స్ 118.1 టన్నులకు పడిపోయినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం తులం బంగారం ధరి లక్ష వరకు ఉన్నది. డబ్ల్యూజీసీ అంచనాల ప్రకారం ఈ యేడాది బంగారం డిమాండ్ 700 నుంచి 800 టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ ఏడాదిలో బంగారం ధర 25 శాతం పెరిగింది. 10 గ్రాముల బంగారానికి లక్ష చేరిందన్న గుబులు కొనుగోలుదార్లకు పట్టుకున్నది. అయితే అక్షయ తృతీయ సందర్భంగా బంగారం సేల్స్ బాగున్నట్లు డబ్ల్యూజీసీ ఇండియా సీఈవో సచిన్ జైన్ తెలిపారు. పుత్తడి ధర పెరగడంతో కొందరు దాన్ని కొనేందుకు వెనుకాడుతున్నారు.

## గతేడాది నిస్సాన్ 99వేల యూనిట్ల విక్రయం




**గూర్‌గావ్**

గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో 99,000యూనిట్ల పైగా విక్రయాలు చేసినట్లు నిస్సాన్ మోటార్ ఇండియా తెలిపింది. ఇందులో దేశీయంగా 28,000 పైగా యూనిట్లు, ఎగుమతుల్లో 71,000 యూనిట్లు సాధించినట్లు వెల్లడించింది. వన్ కార్, వన్ వరల్డ్" సిద్ధాంతం కింద ఎగుమతులు 65 కి పైగా దేశాలకు విస్తరించాయని పేర్కొంది. నిస్సాన్ వృద్ధికి భారత్ బలమైన స్తంభంగా ఉందని నిస్సాన్ ఇండియా ఆపరేషన్స్ ప్రెసిడెంట్ ఫ్రాంక్ టోర్రెస్ అన్నారు .

## ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్ బ్యాంక్ లాభాల్లో తగ్గుదల

ujjivan
UJJIVAN SMALL FINANCE BANK
Build a Better Life

**బెంగళూరు**

గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నికర లాభాలు 75 శాతం తగ్గి రూ.83 కోట్లకు పరిమితమయ్యాయి. ముఖ్యంగా రుణాలు వ్యయాలు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.330 కోట్ల నికర లాభాలు సాధించింది. గడిచిన క్యూ4లో మొత్తం ఆదాయం 4.4 శాతం పెరిగి రూ.1843 కోట్లుగా ఉండగా.. వ్యయాలు 19 శాతం ఎగిసి రూ.1483 కోట్లకు చేరాయి. ఉద్యోగుల వ్యయాలు పెరగడంతో పాటుగా డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లు చెల్లించాల్సి వచ్చిందని ఆ సంస్థ పేర్కొంది.

## పంజాబ్ ఘన విజయం..
## చెన్నైకు మళ్లీ పరాజయమే

వరుస పరాజయాలతో కునారిల్లుతున్న చెన్నై సూపర్ కింగ్స్ మరో అపజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బ్యాటింగ్‌లో రాణించినప్పటికీ బౌలర్లు చేతులెత్తేయడంతో పరాజయం పాలైంది. 4 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ రోజు చెన్నైలోని స్వంత మైదానం అయిన చెపాక్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడింది . ఈ మ్యాచ్‌లో పరాజయం పాలై ప్లే ఆఫ్స్ అవకాశాలను దూరం చేసుకుంది. చెన్నైకు వరుసగా ఇది మూడో పరాజయంటాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో చెన్నై టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలో పంజాబ్ బౌలర్లు చెలరేగారు. 48 పరుగులకే మూడు వికెట్లు పడగొట్టి చెన్నైను బెంబేలెత్తించారు. అయితే ఆ దశలో ఆల్ రౌండర్ సామ్ కర్రన్ పంజాబ్ బౌలర్లకు అడ్డుగా నిలిచాడు. అద్భుతమైన ఇన్నింగ్స్‌తో చెన్నైను ఆదుకున్నాడు. బ్రెవిస్ (32)తో కలిసి నాలుగో వికెట్‌కు 70కు పైగా పరుగులు జోడించాడు. బ్రెవిస్ అవుటైన



తర్వాత సామ్ కర్రన్ మరింత రెచ్చిపోయాడు.టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో చెన్నై టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలో పంజాబ్ బౌలర్లు చెలరేగారు. 48 పరుగులకే మూడు వికెట్లు పడగొట్టి చెన్నైను బెంబేలెత్తించారు. అయితే ఆ దశలో ఆల్ రౌండర్ సామ్ కర్రన్ పంజాబ్ బౌలర్లకు అడ్డుగా నిలిచాడు. అద్భుతమైన ఇన్నింగ్స్‌తో చెన్నైను ఆదుకున్నాడు. బ్రెవిస్ (32)తో కలిసి నాలుగో వికెట్‌కు 70కు పైగా పరుగులు జోడించాడు. బ్రెవిస్ అవుటైన

తర్వాత సామ్ కర్రన్ మరింత రెచ్చిపోయాడు. యుజ్వేంద్ర ఛాహల్ ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి చెన్నైకు షాకిచ్చాడు. పంజాబ్‌ను మళ్లీ మ్యాచ్‌లోకి తీసుకొచ్చాడు. దీంతో చెన్నై ఆశించిన స్థాయిలో భారీ స్కోరు చేయలేకపోయింది. దీంతో చెన్నై 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌట్ అయింది. పంజాబ్ బౌలర్లలో ఛాహల్ నాలుగు, అర్ష్‌దీప్ రెండు వికెట్లు తీశారు. యన్‌సెన్, ఒమరజ్జీ, హర్‌ప్రీత్ బ్రార్ ఒక్కో వికెట్ తీశారు. 191 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఆ జట్టు ఓపెనర్లు శుభారంభం అందించారు. ప్రభ్ సిమ్రన్ (54), ప్రియాంశ్ ఆర్య (23) తొలి వికెట్‌కు 44 పరుగులు జోడించారు. ప్రియాంశ్ అవుటైన తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో పంజాబ్ 19.4 ఓవర్లలో చెన్నై నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుని 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. చెన్నై బౌలర్లలో పతిరణ, ఖలీల్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

## ఇంగ్లండ్ పర్యటనకు 35 మంది ఫిక్స్..
## కెప్టెన్‌గా రోహిత్.. ఆ ఇద్దరికి లక్కీఛాన్స్?

ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది.

**పాటిదార్, నాయర్‌లకు అవకాశం..**

బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం



ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట.

**రోహిత్‌పైనే నమ్మకం..**

బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.

# స్పోర్ట్స్

## టీమిండియా జట్టు జరిమానా విధించిన ఐసీసీ..

### ఇంతకీ ఏం జరిగిందంటే..?

శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు సిరీస్ తొలి మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణం టీమిండియా వుమెన్స్ జట్టుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జరిమానా విధించింది. ఆదివారం కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచిన విషయం తెలిసిందే.

BOARD OF CONTROL FOR CRICKET IN INDIA

భారత జట్టుకు ఐసీసీ మ్యాచ్ ఫీజులో ఐదు శాతం జరిమానా విధించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 రూల్‌ని ఉల్లంఘించిందని.. నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయలేకపోవడంతో మ్యాచ్‌లో ఐదుశాతం జరిమానా విధించనున్నట్లు పేర్కొంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇందుకు అంగీకరించిందని పేర్కొంది. ముక్కోణపు సిరీస్‌లోని రెండు మ్యాచుల్లో భారత జట్టు విజయం సాధించింది. ఆదివారం కొలంబోలో జరిగిన మ్యాచ్‌ను వర్షం కారణంగా 39 ఓవర్లకు కుదించారు.టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన శ్రీలంక మహిళల జట్టు 38.1 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. ఆ తర్వాత భారత జట్టు 29.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 149 పరుగులు చేసి మరో 56 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను నెగ్గింది. ఆఫ్ స్పిన్నర్ రాణా 31 పరుగులకు 3 వికెట్లు తీయగా.. ఎడమచేతి వాటం స్పిన్నర్ చరణిని 26 పరుగులు ఇచ్చి రెండు వికెట్ల పడగొట్టింది. సీనియర్ ఆఫ్ స్పిన్నర్ దీప్తి శర్మ కూడా 5.1 ఓవర్లలో 22 పరుగులకు రెండు వికెట్లు తీసింది. ముక్కోణపు సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను భారత జట్టు 15 పరుగుల తేడాతో ఓడించింది. మంగళవారం కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో ప్రతీకా రావల్ అర్ధ సెంచరీ రాణించడంతో భారత్ 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌట్ అయింది. తాజ్మిన్ బ్రిట్స్ అత్యధికంగా 109 పరుగులు చేసింది. స్నేహ్ రాణా ఐదు వికెట్లు పడగొట్టగా, అరుంధతి రెడ్డి, శ్రీ చరణి, దీప్తి శర్మకు తలా ఒక వికెట్ దక్కింది.




# థగ్ లైఫ్' నుంచి తెలుగు ఫస్ట్ సింగిల్ 'జింగుచా'.!

లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. 'నాయగన్' (నాయకుడు 1987) తర్వాత దాదాపు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఈ సినిమా రాబోతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. శింబు, అశోక్ సెల్వన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఇప్పటికే టీజర్‌ను వదిలిన టీం తాజాగా తెలుగు ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. జింగుచా అంటూ సాగే ఈ పాటకు అనంత్ శ్రీరామ్ లిరిక్స్ రాయగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు.

# షారుక్‌తో 6వ సారి జోడి కడుతున్న దీపికా పదుకొనే.!

బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొనే సినిమాలకు గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. జవాన్, కల్కి చిత్రాల తర్వాత మళ్లీ దీపికా ఏ సినిమాలోను నటించలేదు. గతేడాది తల్లిగా బాధ్యతలు తీసుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం అమ్మతనాన్ని ఎంజాయ్ చేస్తుంది.ఇదిలావుంటే దీపికా మళ్లీ సినిమాలకు ఒకే చెబుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఆమె బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ నటిస్తున్న కింగ్ సినిమాలో హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఐదు సార్లు షారుక్‌తో జోడి కట్టిన ఈ అమ్మడు తాజాగా మరోసారి సినిమా చేయబోతుంది. దీనికి సంబంధించి బాలీవుడ్ మీడియాలో ప్రస్తుతం వార్తలు వైరల్‌గా మారాయి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో షారుఖ్ కూతురు సుహానా ఖాన్ కూడా ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. షారుఖ్ 'ఓం శాంతి ఓం' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన దీపికా పదుకొనే ఆ తర్వాత షారుఖ్‌తోనే కలిసి 'చెన్నై ఎక్స్‌ప్రెస్' 'హ్యాపీ న్యూ ఇయర్', 'పఠాన్', 'జవాన్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించింది. 'కింగ్' వీరిద్దరి కలయికలో వస్తున్న 6వ చిత్రం. ఈ చిత్రంలో అభిషేక్ బచ్చన్ మరియు జైదీప్ అహ్లావత్ కూడా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. 'కింగ్' సినిమా ముంబైలో మే 18 నుండి షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్, సచిన్-జిగర్ సంగీతం అందిస్తున్నారు.



# నేనలా మాట్లాడి ఉండాల్సింది కాదు


నటి ప్రీతి జింటా అభిమానికి క్షమాపణలు చెప్పారు. ఓ అభిమాని ప్రశ్నకు ఆమె స్పందించిన తీరు పలు విమర్శలకు దారి తీసింది. దాంతో ఆమె క్షమాపణ చెప్పక తప్పలేదు. వివరాల్లోకెళ్తే.. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ప్రీతి.. ఎక్స్ వేదికగా ఇటీవల అభిమానులతో ఇంటరాక్ట్ అయ్యారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని.. 'హిందుత్వంపై మీ అభిమానం చూస్తుంటే మీరు భాజపాలో చేరతారేమో అనిపిస్తుంది? రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన ఉందా? అనడిగాడు. ఈ ప్రశ్న వినగానే ప్రీతి జింటా అసహనానికి లోనయ్యారు. కాస్త కఠినంగానే జవాబిచ్చారు.'దేవాలయాలకూ, కుంభమేళాలకు వెళ్తే భాజాపాలో చేరినట్టేనా? అంటే నా సంస్కృతినీ నా ధర్మాన్ని గౌరవించడం కూడా నేరమేనా? ఈ సోషల్ మీడియాతో వచ్చే ఇబ్బంది ఇదే. ప్రతి ఒక్కరూ ఇక్కడ జడ్జ్ చేసేవారే.' అంటూ ఘాటు స్పందించారు ప్రీతి జింటా. అయితే.. నెట్టింట ఆమె ప్రవర్తించిన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. చిన్న ప్రశ్నకు ఇంత కఠినంగా జవాబివ్వాలా? అంటూ కొందరు ఎదురు ప్రశ్నించారు. దాంతో సదరు అభిమానికి ప్రీతి క్షమాపణలు చెప్పక తప్పలేదు. 'క్షమించండి.. నేనలా మాట్లాడి ఉండాల్సింది కాదు. ప్రస్తుతం విదేశాల్లో ఉంటున్నా. నా పిల్లలు భారతీయతనూ, మన సంప్రదాయాన్నీ, ధర్మాన్నీ మరచిపోకూడదనే తరచూ వాళ్లను దేవాలయాలకు తీసుకెళ్తుంటా. దురదృష్టవశత్తూ దాన్ని కూడా వేరేలా అర్థం చేసుకుంటున్నారు. రాజకీయం చేస్తున్నారు. అందుకే అలా మాట్లాడా.' అంటూ వివరణ ఇచ్చారు ప్రీతి జింటా.



# 'బలగం' వేణుకి 'ఎల్లమ్మ' కష్టాలు..

## మోక్షమెప్పుడో?

బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్న దర్శకుడు వేణు యెల్దండి. తన తదుపరి చిత్రం కోసం కసరత్తులు ప్రారంభించిన విషయం తెలిసిందే. వేణు తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ' అనే చిత్రం రాబోతుండగా.. ఈ సినిమాలో కథానాయకుడిగా నితిన్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి దిల్ రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్యంలో గ్రామదేవతల చుట్టూ తిరిగే సోషల్‌డ్రామా ఇదని సమాచారం. అయితే ఈ సినిమాకు ఇప్పటివరకు కథానాయిక ఒకే అవ్వలేదు. మొదట ఈ మూవీలో సాయిపల్లవిని ఎల్లమ్మ కోసం అనుకున్నారు. సాయి పల్లవి కూడా కథలోని కొత్తదనం, భావోద్వేగాలు నచ్చడంతో వెంటనే ఒకే కూడా చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే అనుకొని కారణాల వలన సాయి పల్లవి మధ్యలోనే తప్పుకుంది.అనంతరం కీర్తి సురేష్‌ని ఎల్లమ్మ కోసం సంప్రదించగా.. పాత్ర బాగా ఉన్న డేట్స్ కుదరకపోవడంతో చేయలేనని చెప్పిందంట.. ఆ తర్వాత శ్రీలీలని తీసుకుందామంటే నితిన్‌తో ఇప్పటికే రెండు సినిమాలు చేయడంతో వద్దనుకున్నారు మేకర్స్. అయితే తాజాగా మళ్లీ హీరోయిన్‌ని వెతికే పనిలో పడ్డారు మేకర్స్. ఒక అణచివేతకు గురైన సమాజానికి చెందిన పాడే బృందం యొక్క భావోద్వేగ ప్రయాణాన్ని అన్వేషించేదే ఈ సినిమా అని తెలుస్తుంది. కథ వారి ఆకాంక్షలను, పోరాటాలను చిత్రీకరిస్తుంది. ఈ చిత్రం కథ ఆధ్యాత్మిక అంశాన్ని జోడించి యెల్లమ్మ దేవత చుట్టూ కేంద్రీకృతమై ఉంది అని అందుకే సరైన కథానాయిక కోసం వేణు వెతుకుతున్నాడని సమాచారం.





# రాధే శ్యామ్' దర్శకుడితో వరుణ్ తేజ్ మూవీ.?

టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మెర్లపాక గాంధీ దర్శకత్వంలో ఒక హర్రర్-కామెడీ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కొరియన్ కనకరాజు' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా ఈ ఇండో-కొరియన్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాయి.ఇదిలావుంటే.. తాజా సమాచారం ప్రకారం వరుణ్ తేజ్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశలు ఉన్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్ దర్శకుడు రాధాకృష్ణతో కలిసి పనిచేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాధాకృష్ణ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రానికి దర్శకత్వం వహించారు. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. 'రాధే శ్యామ్' విడుదల తర్వాత రాధాకృష్ణ తన తదుపరి చిత్రం గురించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఇప్పుడు వరుణ్ తేజ్‌కు ఆయన ఒక అందమైన ప్రేమకథను వినిపించారని సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ కథ వరుణ్ తేజ్‌ను ఎంతగానో ఆకట్టుకుందని సమాచారం. ప్రస్తుతానికి ఇది కేవలం ఊహాగానం మాత్రమే. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుందో అధికారికంగా తెలియాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, వరుణ్ తేజ్ మరియు రాధాకృష్ణ కాంబినేషన్‌లో ఎలాంటి చిత్రం వస్తుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492